క్లుప్తంగా

నేడు రామాయణ పారాయణం

మోతీనగర్: మూసాపేట డివిజన్ పాండు రంగానగర్‌లోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈనెల 20వ తేదీన సాయంత్రం 7.30 నుంచి 8 గంటల వరకు రామాయణ పారాయణం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం కుమారి సహస్రచే భరతనాట్యం ఉంటుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కార్యనిర్వాహణ అధికారి జీఏకే కృష్ణ తెలిపారు.

పాత దుస్తులు దానమివ్వండి

సాక్షి, సిటీబ్యూరో: నిరుపేదల సహాయార్థం.. ప్రముఖ ఎన్‌జీఓ నిర్మాణ్ ఆధ్వర్యంలో మాదాపూర్‌లోని ఇనార్బిట్ మాల్‌లో 'బైగాన్ ఫ్యాషన్ డొనేషన్ డ్రైవ్'ను నిర్వహిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. దీనిలో భాగంగా నగరవాసులు మాల్లో ఏర్పాటు చేసిన కియోస్క్‌లో తమ దగ్గర ఉన్న వినియోగంలో లేని దుస్తులను విరాళంగా ఇవ్వవచ్చనీ,బదులుగా,ఐఎస్-రివార్డ్స్ లాయల్టీ ప్రోగ్రామ్ ద్వారా 100 వరకూ ఐఎస్ నాణేలు పొందవచ్చనీ వివరించారు. ఈ డ్రైవ్ అక్టోబర్ 5 వరకూ కొనసాగుతుందన్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

మోతీనగర్: అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్‌లో కార్పొరేటర్ సబిహా బేగం మంగళవారం సీసీరోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అల్లాపూర్ డివిజన్‌లోని అన్ని బస్తీల్లో అధునాతన మౌలిక వసతులతో కూడుకున్న అభివృద్ధిని చేసుకోగలుగుతున్నామని అన్నారు. అల్లాపూర్ డివిజన్ అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సంజీవరెడ్డి, కాశీనాథ్‌చారి పాల్గొన్నారు.

కంటి ఉచిత వైద్య శిబిరం

భాగ్యనగర్‌కాలనీ: అన్ని వర్గాల ప్రజలు ఆదుకోవడమే ఏకైక లక్ష్యంగా ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో మంగళవారం కంటి ఉచిత శిబిరాన్ని నిర్వహించారు. సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ భిక్షపతి యాదవ్, ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకొని వారికి నాణ్యమైన విద్య, వైద్యం అందించడానికి తమ వంతు బాధ్యతగా ట్రస్ట్ స్థాపించి వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నరసింహాచారి, వెంకటస్వామిరెడ్డి, నర్సింగ్ యాదవ్, కుమార్‌యాదవ్, ఆంజనేయులు యాదవ్, కృష్ణగౌడ్, సందీప్ గౌడ్, ఎత్తరి రమేష్, రవీందర్‌రెడ్డి, సాయిరాం, సుంకయ్య, రాయల్ కిరణమ్మ, సైదమ్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

న్యాక్‌లో 3 నెలల ఉచిత శిక్షణ

మాదాపూర్: మాదాపూర్‌లోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ అధ్వర్యంలో ఎస్సీ, బీసీ-సీ వర్గానికి చెందిన బీ.ఈ లేదా బీ.టెక్ సివిల్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్ల కోసం 3 నెలల ప్లేస్‌మెంట్ లింక్డ్ ఫినిషింగ్ స్కూల్ ప్రోగ్రామ్‌ను ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణను ఇవ్వనున్నారు. ఉచిత భోజన వసతి కల్పించనునారు. 100 శాతం ప్లేస్‌మెంట్‌లను కల్పించనున్నటు నిర్వాహకులు తెలిపారు. శిక్షణలో చేరడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు వి.భార్గవాచారి ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఫోన్. 7097114947, బీ.వినోద్ నాయక్ ఫోన్. 8309758627లలో సంప్రదించగలరు.

అన్నదానం

ఆల్విన్‌కాలనీ: సేవ్ ఎ లైఫ్ (సేఫ్టీ ఫర్ హ్యూమనిటీ) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఆల్విన్‌కాలనీలోని రాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రాణా ప్రతాప్, రాజేశ్వరి, అనసూయ సూరగన, ఏఆర్ స్టూడియోస్ వ్యవస్థాపకురాలు అనురాధ, రాహుల్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



జై జై గణేశా..

జయములివ్వు బొజ్జ గణేశా!

వినాయక చవితి పండగను సోమ, మంగళవారాల్లో ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఇళ్లల్లో, మండపాలల్లో వినాయక ప్రతిమలను ప్రతిష్ఠించి ప్రత్యేకంగా అలంకరించారు. పూలు, పండ్లు, పత్రిల మధ్య వినాయకుడు దర్శనమిచ్చారు. గణనాథుడికి ఇష్టమైన కుడుములు, పిండితో చేసిన పాయసాన్ని నైవేద్యంగా సమర్పించారు. బస్తీలు, కాలనీల్లో ఎటు చూసిన భక్తిగీతాలతో గణేశ్ మండపాలు కనిపించాయి. జై బోలో గణేశ్ మహారాజ్‌కి జై అంటూ నామస్మరణతో మండప పరిసరాలు మార్మోగాయి. ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు మండపాలకు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం



రెయిన్‌బో విస్టాస్‌లో జరిగిన వినాయక చవితి వేడుకల్లో భక్తులు



టీం చతుర్భుజ్ ఆధ్వర్యంలో



శ్రీనివాసకాలనీ బీఎంఆర్ రెసిడెన్సీలో జరిగిన పూజలో భక్తులు



మూసాపేట నవయువక యూత్ అసోసియేషన్ గణనాథుడి వద్ద తూము శ్రావణ్‌కుమార్



6వ ఫేజ్‌లో కేదార్‌నాథ్ ఆలయ సెట్టింగ్



వినాయక భక్త బృందం కమిటీ గణనాథుడికి జరిగిన పూజలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్



పూజలో పాల్గొన్న ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్ కుటుంబసభ్యులు



కూకట్‌పల్లి బీజేపీ కార్యాలయంలో..



మూసాపేట గ్రామంలోని గణపతి యూత్ అసోసియేషన్ వినాయకుడు



వినాయక మండపంలో టీపీసీసీ సభ్యుడు గొట్టిముక్కల వెంగళరావు పూజలు



శ్రీ వివేకానందనగర్ సేవా సమితి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించిన పులిగొళ్ల శ్రీనివాస్ యాదవ్



వి. రామారావు నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన పూజలో బీసీసెల్ అధ్యక్షుడు నాగుల సత్యం



ఆంజనేయనగర్‌లో గణేష్ మండపంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు



కూకట్‌పల్లి బీఆర్‌ఎస్ కార్యాలయంలో జరిగిన పూజలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు



హస్మత్‌పేట వడ్డెర సంఘం యూత్ అసోసియేషన్ గణపతికి పూజలు చేస్తున్న మక్కాల నర్సింగ్‌రావు





ఓల్డ్ బోయిన్‌పల్లిలో ఏర్పాటు చేసిన గణనాథునికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన చంద్రయాన్ 3 రాకెట్ నమూనాతో గణేష్ మండపం వద్ద నిర్వాహకులు



ప్రత్యేక ఆకర్షణగా ఇస్రో గణపతి మండపం

చంద్రయాన్-3ని విజయవంతం చేసి ఇస్రో శాస్త్రవేత్తలు దేశానికి ఘనకీర్తిని తెచ్చి పెట్టారు. ఈ మేరకు కూకట్‌పల్లి శాంతినగర్‌లో ఇస్రో సేవలను గుర్తు చేసుకుంటూ చంద్రయాన్ రాకెట్ మండపాన్ని అద్భుతంగా ఏర్పాటు చేశారు. వినూత్నంగా రాకెట్ మండపం ఏర్పాటు చేయడంతో భక్తులు భారీగా తరలివస్తున్నారు. మండపం ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందిస్తున్నారు.



ఇస్రో శాస్త్రవేత్తలు రూపొందించిన చంద్రయాన్ 3 రాకెట్ నమూనాతో గణేష్ మండపం

భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి

- జోనల్ కమిషనర్ మమత
- చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్ల పర్యవేక్షణ





కూకట్‌పల్లి: గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ మమత మంగళవారం అధికారులతో కలిసి ఐడీఎల్, ప్రగతినగర్ చెరువు ప్రాంతాలను పర్యవేక్షించారు. ఏర్పాట్లను పరిశీలించి తగు సలహాలు, సూచనలు చేశారు. చెరువు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. గణేశ్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. బేబీపాండ్‌లో వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ పి.చిన్నారెడ్డి, డీసీ రమేష్, కృష్ణయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో జీహెచ్ఎంసీ కార్మికురాలు మృతి

బాలానగర్: జీహెచ్ఎంసీలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికురాలు జి. స్వరూప (38) ఐడీపీఎల్ కంపెనీ వద్ద రోడ్డు దాటుతుండగా అతివేగంగా వచ్చిన ఓ గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందింది. గుజ్జనూరి వెంకన్న, స్వరూప దంపతులు మహబూబాబాద్ జిల్లాలోని ఇనుగుర్తి గ్రామానికి చెందిన వారు. కాగా స్వరూప జీహెచ్ఎంసీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తోంది. మృతురాలి భర్త వెంకన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



స్వరూప (ఫైల్)

పారిశుద్ధ్య కార్మికుల ఆందోళన...

బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పారిశుద్ధ్య కార్మికురాలు స్వరూప మృతిని అధికారులు పట్టించుకోలేదని కార్మికులు ఆందోళన చేశారు.

బిగ్ గ్రీన్ గణేశ్‌కు పూజలు

పాల్గొన్న టాలీవుడ్ నటీనటులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లిలోని అశోక మాల్‌లో బిగ్ గ్రీన్ గణేశుడిని మంగళవారం ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమంలో టాలీవుడ్ నటులు దేవరకొండ, రాజ్‌తరుణ్, నటి మాళ్వీ మల్హోత్రా, దర్శకుడు ఏఎస్ రవికుమార్ పాల్గొన్నారు. అనంతరం 92.7 బిగ్ ఎఫ్ఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. కాగితాల నుంచి గణేశ్ విగ్రహాన్ని తయారు చేయడంతో పాటు విత్తన గణేశుడిని చేయడం ద్వారా అవార్డు గెలుచుకోవటం ఈ కార్యక్రమం హైలెట్‌గా మారిందన్నారు. అతిథులు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ గణేశ్ చతుర్థిని ఏకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహంతో జరుపుకోవాలన్నారు. ఇది మన తరానికి మాత్రమే కాకుండా భావితరాలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 92.7 బిగ్ ఎఫ్ఎం ఆర్జేలు శేఖర్ బాషా, క్రిష్, గ్రేస్, అర్చన, పీకే తదితరులు పాల్గొన్నారు.



అశోకమాల్‌లో జరిగిన పూజలో సినీనటులు



శరవేగంగా శ్మశానవాటిక నిర్మాణ పనులు

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని రాంనరేష్‌నగర్ శ్మశానవాటికలో జరుగుతున్న సుందరీకరణ, అభివృద్ధి నిర్మాణ పనులను కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాంనరేష్ నగర్ శ్మశానవాటిక అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఈ శ్మశానవాటికలో అంత్యక్రియ ప్లాట్ ఫారం, అడ్మినిస్ట్రేషన్ భవనం, అంతర్గత రోడ్లు, టాయిలెట్లు వాటర్ ఫౌంటైన్, స్నానాల గదులు, మనిషి జీవిత చరిత్ర తెలిపే చిత్రాలు, ప్రహరీ నిర్మిస్తున్నామని తెలిపారు. అదే విధంగా అంత్యక్రియలు సజావుగా ప్రశాంత వాతావరణంలో జరుపుకునే విధంగా అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ గోవర్ధన్, ఏఈ రాజీ, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీవాసులు నక్క శ్రీనివాస్, వెంకటయ్య యాదవ్, సిందం శ్రీకాంత్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



రాంనరేష్ నగర్ శ్మశానవాటిక అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు

ఒప్పంద అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలి

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్‌లో పనిచేస్తున్న 224 మంది ఒప్పంద అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలనే డిమాండ్‌తో చేస్తున్న సమ్మె 11వ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయడం వల్ల వర్సిటీకి పూర్తి స్థాయి ఫ్యాకల్టీ అందుబాటులోకి వచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. కొంత మంది రెగ్యులర్ ఫ్యాకల్టీ రెగ్యులరైజ్ కాకుండా అడ్డుకుంటూ ప్రతిబంధకాలు సృష్టిస్తున్నారని అన్నారు. వారి కుటిల బుద్ధిని మార్చుకోవాలని లేకపోతే తీవ్రంగా ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ ఖన్నా, దశరథం, నరేష్ యాదవ్, దేవేందర్, రంజిత్, రాజేష్, అశోక్, మానస, సంపత్, నరేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



జేఎన్‌టీయూహెచ్‌లో సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్ట్ అధ్యాపకులు

డబుల్ ఇళ్లను విడతల వారీగా ఇస్తాం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- 37వ రోజుకు చేరుకున్న పాదయాత్ర

కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్‌లో కొనసాగుతున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాదయాత్ర మంగళవారం 37వ రోజుకు చేరుకుంది. కార్పొరేటర్ శిరీష బాబూరావుతో కలిసి డివిజన్‌లోని బస్తీలు, కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా సమస్యలను నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అక్కడే ఉన్న ప్రజలను సంక్షేమ పథకాలు సరిగా అందుతున్నాయా.. లేదా అని ఆరా తీశారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేశామన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులను సత్వరమే పూర్తి చేస్తామన్నారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలకు మరమ్మతులు కేటీఆర్ సహకారంతో పూర్తి చేసుకున్నామని వీటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. డివిజన్‌లో చేసిన అభివృద్ధికి ఎక్కడకు వెళ్లినా ప్రజలు నీరాజనం పలుకుతున్నారని గుర్తు చేశారు.

◆ నెల రోజులుగా కొనసాగుతున్న పాదయాత్రలో స్థానికులు చిన్న చిన్న సమస్యలు తప్ప పెద్ద సమస్యలేమీ తన దృష్టికి తీసుకురాలేదని తెలిపారు. పెన్షన్లు దరఖాస్తు చేసుకున్న వారికి మార్చి నుంచి అందేలా కృషి చేస్తామన్నారు. అదే విధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారికి విడతల వారీగా ఇస్తామని హామీ ఇచ్చారు. పైరవీలు లేకుండా నేరుగా లబ్ధిదారులకే అందేటట్లు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.



బాలాజీనగర్ డివిజన్‌లో పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శిరీష

నేడు ఈ ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాదయాత్ర

మూసాపేట: కూకట్‌పల్లిలోని శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి దేవాలయం నుంచి ఎమ్మెల్యే పాదయాత్ర ప్రారంభవుతుందని కార్పొరేటర్ శిరీష బాబూరావు ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 7.30 గంటల నుంచి పీపుల్స్ హాస్పిటల్ లేన్, వివేక్ నగర్ కమ్యూనిటీహాల్ లేన్, ఓల్డ్, న్యూ బాలాజీనగర్ ప్రాంతాల్లో పాదయాత్ర కొనసాగుతుందన్నారు.

నాలా రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన

కూకట్‌పల్లి: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీకాలనీ ఎల్ఐజీ బతుకమ్మ కుంట దగ్గర నాలా రిటైనింగ్ వాల్ పనులకు మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రూ.66లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న నాలా రిటైనింగ్ వాల్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శిరీష బాబూరావు, మాజీ కార్పొరేటర్ బాబూరావు, కో ఆర్డినేటర సతీష్ అరోరా, డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్, డివిజన్ ఇన్‌చార్జి సాయిబాబా చౌదరి, పవన్‌కుమార్, రంగమోహన్, జి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీకాలనీ ఎల్ఐజి బతుకమ్మ కుంట దగ్గర నాలా రిటైనింగ్ వాల్ పనుల కోసం శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శిరీష